Assembles Of The Living Elohim (1 Tim 3:15), India Presents...............

Satyamunakai Poratam REGD. No. 67970/97

# సత్యమునకై పోరాటం

జీవముగల ఎలోహీం సమాజము



Editor & Publisher : Bro. Isaac E. Kusuma
MALIKIPURAM - 533 253
E.G.Dt. (A.P) India
E-mail : info@aotle-india.org
Phone : 08862-227613
Cell : 9908831613

Regd. Monthly Newspaper
Postal Regd. NO. H/APM/01
Valid upto 12/2009 Posted on 30th of EveryMonth
Annual Subscription Rs.50/-

To:

VOLUME : 12 | ELUL 5768 (August 2007) | Pages : 4 | Issue : 116

**గమనిక : ఈ పత్రిక కేవలం సత్యాన్వేషకుల కొరకు మాత్రమే గాని, క్రైస్తవ మతశాఖల వారి కొరకు కాదు**

# పెంతెకొస్తు పండుగ దినమును లెక్కించుట ఎట్లు?

**బ్రదర్ వాయ్ విల్క్స్** (Voy Wilks)

ప్రతి యేట వచ్చు యావె పండుగలన్నిటిలో ఒక్క వారముల పండుగ (పెంతెకొస్తు) ను మాత్రమే లెక్కింపవలసియున్నది. మిగత అన్ని వార్షిక పండుగలు లెక్కింప నవసరములేకుండా ఒకే నిర్ణయ మాసములో అదే దినమున వచ్చును.

పెంతెకొస్తు పండుగ దినము కొరకు మనము 50 దినములు లెక్కింపవలసియున్నది. అందునుబట్టి పెంతెకొస్తు పండుగదినము ప్రతియేట ఒకే నెలలో అదే తేదీన రాదని రూఢియగుచున్నది. ఏడు వారములు లెక్కించి వాటికి ఒకరోజు కలుపుట తేలికయే. అయితే, ఎప్పటి నుండి లెక్కింపు ఆరంభించవలసియున్నది?

కొందరైతే యూదీయుల లెక్కను అనుసరించుట మంచిదని భావిస్తారు, ఎందుకంటే యావె వారికిచ్చిన పరిశుద్ధ వాక్యమును బట్టి. ఇది ముందుగ జ్ఞానయుక్తమైన సలహాగా కనబడును. అయితే పెంతెకొస్తును ఎప్పుడు ఆరంభించవలెనో తెలుపుటకు యూదీయ ప్రజలలో సుమారు నాలుగు విభిన్న అభిప్రాయములున్నందున సరైన పద్ధతి నొకటి కావలసియున్నది.

**జుడైక (యూదీయ) సర్వాసంగ్రహ నిఘంటువు (ఎన్‌సైక్లోపీడియా) ప్రకారము:**

సద్దూకయులు వారముల సబ్బాతు మరుసటి దినముతో లెక్కింపు ఆరంభించేవారు. అది పులియని రొట్టెల పండుగ దినములలో వచ్చినందున ప్రతియేట ఆదివారమునాడు పెంతెకొస్తు ఆచరించేవారు. కరైటు యూదులు మరియు సమరియులు యీ అలవాటును నేటికి పాటించుచు చున్నారు. బోయిస్తూసియనులు కూడ ఈ పద్ధతి ప్రకారము లెక్కించుచున్నారు.

ప్రతియేట సివాన్ మాసములో 6వ దినమున పెంతెకొస్తు పండుగను ఆచరించుటకుగాను పరిసయ్యులు 50దినముల లెక్కింపును అబీబ్‌నెల 15వ రోజు తర్వాత ప్రారంభించేవారు. ఇదే పద్ధతిని నేటికి యూదులలో అనేకులు అవలంభించుచున్నారు.

ఎస్సెనీయులు సూర్య అధారిత పంచాంగమును వాడేవారు. అందును బట్టి వారి పండుగ దినములు సరైనవిగాయున్నవని నమ్మలేము. అయితే ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, వారు పెంతెకొస్తు పండుగ దినముకొరకు అబీబు మాసములో 27 దినమున లెక్కింపు ప్రారంభించేవారు, వారు పెంతెకొస్తు పండుగను ప్రతియేట సివాన్ మాసములో (మూడవనెల) 15వ దినమగు ఆదివారము నాడు ఆచరించేవారు.

కూషు (ఇతియోపియ) దేశము లో నివసించు ఫలాశ యూదులు 50దినముల లెక్కింపును అబీబ్‌నెల 21వ దినము నుండి లెక్కించేవారు. అందును బట్టి ప్రతియేట సివాన్ నెల 12వ తేదీన పెంతెకొస్తును ఆచరించేవారు.

దీనినిబట్టియూదుల ఆచారము ను మనము అవలంభించలేము. బైబిలు యావె యొక్క ప్రేరేపణచే వ్రాయబడినదని నమ్ముచున్నాము. మన మత సిద్ధాంతము ఏమైయుండవలెనో తెలుపునది పరిశుద్ధ లేఖనము (2 తిమోతి 3:16,17). గనుక దీనిని మనము పరిశీలించుదము.

**"నీవు ఇశ్రాయేలీయులతో ఇట్లనుము–నేను మీ కిచ్చుచున్న దేశమునకు మీరువచ్చి దాని పంటను కోయునప్పుడు మీ మొదటి పంటలో ఒక పనను యాజకుని యొద్దకు తేవలెను; అతడు యావె సన్నిధిని ఆ పనను అల్లాడింపవలెను... విశ్రాంతి దినమునకు మరుదినమున యాజకుడు దానిని అల్లాడింపవలెను. మీరు విశ్రాంతిదినమునకు మరునాడు మొదలుకొని, అనగా అల్లాడించు పనను మీరు తెచ్చిన దినము మొదలుకొని యేడు వారములు లెక్కింపవలెను. ఏడవ విశ్రాంతి దినపు మరుదినము వరకు మీరు ఏబది దినములు లెక్కించి యావెకు క్రొత్త ఫలముతో నైవేద్యము అర్పింపవలెను...**" (లేవి 23:10,11,15,16).

ఏబదిదినములు లెక్కించునప్పుడు మొదటిగా అడుగ వలసిన ప్రశ్న, "15వ వచనములో పేర్కొనబడిన సబ్బాతు ఏది? వారపు సబ్బాతా? వార్షిక పండుగా? లేక పులియని రొట్టెల పండుగ మొదటి దినమా?"

ఈ వచనములో రెండు విషయాలు విపులీకరించబడినవి:

**1. విశ్రాంతిదినము మరుదినమున లెక్క ప్రారంభమగును.**

**2. ఏడవ విశ్రాంతిదినపు మరుదినమున లెక్క అంతమగును.**

పెంతెకొస్తు దినముకొరకు లెక్కించుట ఏ దినమున ఆరంభించవలెనో తెలియుటకు, లేఖనాధారిత క్యాలెండరులో మూడవ మాసమును పరిశీలించవలసియున్నది. ఈ మూడవ మాసములో యావె పండుగలేమైన ఉన్నవా? ఒక్కటి మాత్రమే కలదు – అది పెంతెకొస్తు పండుగ. లేవికాండము 23 అధ్యాయము ప్రకారము యావె క్యాలెండరులోయున్న వార్షిక పండుగలు మొదటినెల లేక ఏడవ నెలలో గలవని కనుగొనగలము. పరిశుద్ధ గ్రంథ ప్రకారముగా వచ్చు ప్రతి ఏడాది పండుగ ఒక్క పెంతెకొస్తు అని గుర్తించగలము. అందునుబట్టి మూడవనెలలో వచ్చు సబ్బాతులన్నియు వారపు సబ్బాతులే. సబ్బాతు మరుదినమున పెంతెకొస్తు ఎల్లప్పుడు రావలయును. అది "**ఏడవ విశ్రాంతి దినపు మరుదినము వరకు మీరు ఏబది దినములు లెక్కింపవలెను.**" (లేవి 23:16)

(పెంతెకొస్తను లెక్కించుటకు) "ఏడవ సబ్బాతు మరుదినము"తో లెక్కించమని లేఖనములు చెబుచున్నందున, "ఏడవ సబ్బాతు" అనునది వారములో ఏడవదినమును సూచించుచున్నది. ఎందువలనగా వారపు సబ్బాతు మినహా మరే సబ్బాతులు మూడవ మాసములో లేవు. ఒక్క పెంతెకొస్తు మాత్రమే యున్నది. మూడవ మాసములో వారపు సబ్బాతును గూర్చి "మరుదినముతో" వెనుకకు లెక్కించినప్పుడు ఏబదియవ దినము ఎల్లప్పుడు వారపు సబ్బాతునేవచ్చును. దయచేసి మీరు ఇట్లు ప్రయత్నించండి. ఇది ఇలా నిజమయినప్పుడు (వారపు) సబ్బాతు మరుదినముతో లెక్కించుట సులువుగానుండును. ఎందువలననగా (వారపు) సబ్బాతు మొదటి మాసములో వచ్చు పులియని రొట్టెల పండుగ రోజులలో వచ్చును. ఏబదియవ దినము (ఏడవ సబ్బాతు మరుదినమున) పెంతెకొస్తు దినము. లేఖనముల ప్రకారము వచ్చు క్యాలెండరు సంవత్సరములో ఇది ఎల్లప్పుడు మూడవ మాసములో వచ్చును.

లేవికాండము23:15 వచనము 1లో "ఏడు వారములు ఉండవలెను" అను వాక్యము సబ్బాతు మరుదినమునుండి లెక్కింపవలెననుటకు మరొక నిదర్శనము. వేరే తర్జుమాలో "ఏడు పూర్తి వారముల"ని వ్రాయబడినది. "పూర్తిగా" లేక "నిండుగ" అని పదము వాడినప్పుడు, ఆదివారము మొదలు ఏడుదినముల వారమని అర్థమగుచున్నది. ఏడుదినముల కాలము వారమగును. సంపూర్ణమైన వారము ఆదివారముతో ఆరంభమగును.

**పండుగ కాలములో లెక్కింపు ఆరంభమగును**

ఇదే నిజమైనప్పుడు పెంతెకొస్తు పండుగ ఎల్లప్పుడు ఆదివారమునాడు వచ్చును. ఇది మరొక ప్రశ్నను తీసుకువచ్చును. ఏ ఆదివారము? వారములో ఏ రోజుతో లెక్కింపు ప్రారంభించవలెనో నిర్ణయమైనది. ఈ ఏబది దినములు ఏడాదిలో ఎప్పుడు, ఏ వారములో లెక్కించుట మనము ప్రారంభించవలసియున్నది? పులియని రొట్టెల పండుగ దినములలో లేక ఆ పండుగ పిదప వారములో యూదుల మత తెగలన్నియు లెక్కించుట ప్రారంభింతురు.

ఏ వారముతో లెక్కింపు ప్రారంభించవలెనో అను దాని మీద యూదయ సంప్రదాయమును బట్టి మనము పోగూడదు. లేఖనములను పరిశోధించుట మంచిది. పులియని రొట్టెల పండుగ దినములలో లెక్కించుట ఆరంభించవలెనని లేవికాండము 23:9–21 వచనములలో పూర్తిగా తేటతెల్లమగుట లేదు. ఈ రీతిగ నుండగలదని మాత్రము తెలుపుచున్నది. ఆ దినములో లెక్కింపు ప్రారంభించవలసియున్నదని మోషేకు తెలియును.

ఇతర గ్రంథాలు ఎక్కువ విపులముగా తెలుపుచున్నవి. గనుక మనము దీని విషయములో సంశయించనవసరము లేదు. **"ఇశ్రాయేలీయులు గిల్గాలులో దిగి ఆ నెల పదునాలుగవ తేదీన సాయంకాలమున యెరికో మైదానములో పస్కాపండుగను ఆచరించిరి. పస్కాపోయిన మరునాడు వారు ఆ దేశపు పంటను తినిరి. ఆ దినమందే వారు పొంగకయు వేచబడియునున్న భక్ష్యములను తినిరి. మరునాడు వారు ఈ దేశపు పంటను తినుచుండగా మన్నా మానిపోయెను, అటు తర్వాత ఇశ్రాయేలీయులుకు మన్నా దొరకకుపోయెను. ఆ సంవత్సరమున వారు కనాను దేశపు పంటను తినిరి." (యెహోషువ 5:10–12).**

పొలములో పండిన క్రొత్త పంటను వారు తినిరని ఈ వాక్యములు సూచించుచున్నవి. వారు పులియని రొట్టెలను కాల్చుటయేగాక, పొంగకయు వేచబడియునున్న ధాన్యమును తినిరి. అది పొలము నుండి క్రొత్తగా వచ్చిన పంటయనియు, అక్కడక్కడ పచ్చిగ కూడయున్నదని రుజువగుచున్నది.

యెరూషలేము బైబిలు గ్రంథము ప్రకారము: "పస్కాపోయిన మరునాడు వారు ఆ దేశపుపంటను, పులియని రొట్టెను మరియు వేచబడియునున్న జొన్నలను తినిరి" అని తెలుపుచున్నది (యెహోషువ 5:11).

"ఈ జొన్న కంకులు" ఇంకను రాలగొట్టని కంకుల రీతిగ (బార్లి మరియు గోదుమలవలె) పొలములోయున్న క్రొత్త పంటవలె ఉండి యుండెను. వారు "పస్కాపోయిన మరునాడు" తినిరి. ఇది అబిబ్ మాసములో పదునాలుగు లేక పదిఅయిదు తేదీలలో పగలు సమయమైయుంటున్నది. ఈ క్రింది చర్యను బట్టి ఏబదియవ దినములు లెక్క ఆరంభము తెలియనగును.

**పండుగ రోజున యివ్వబడిన ప్రథమ ఫలములు**

ఈ చారిత్రాత్మకమైన వ్రాతలను బట్టి (యెహోషువ 5:11) అబిబ్ మాసములో పదునాలుగవ దినము లేక వార్షిక సబ్బాతు దినమున (అబిబ్ 15న) వారు ఆ పనలను అర్పించిరి. అది అబిబ్ మాసములో పదునారవ దినమున మాత్రము కాదు. అది పదునారవ దినమున కానందున, వారపు సబ్బాతు మరునాడు అర్పించినట్లుగా లేవికాండము 23:11లో కనుగొనగలము.

పనను అల్లాడించిన దినమే ఏబది దినములను లెక్కపెట్టుటకు ప్రారంభదినము. అబిబ్ నెల పదునారవ తేది యింక రానందున, వారు ఆదివారము నుండి ఏబదిదినములు లెక్కించియుందురు. వారములో ఏడవదినము సబ్బాతుదినమున ఆ యేడు పస్కా పండుగ వచ్చియుండును.

పులియని రొట్టెల పండుగ దినముల మధ్యలో పనను అల్లాడించినట్లుగ కనబడుచున్నది. పదియవ మాసమునుండి ఇశ్రాయేలీయులు యొర్దాను నదికి పశ్చిమ దిశగా నుండిరి. (యెహోషువ 4:19). అయినను, పస్కా పండుగ మరునాడు వరకు వారు ఆ దేశపు పంటను తినియుండలేదు. ఎందువలన? లేవికాండము 23:14 ప్రకారము పనను అర్పించనంతవరకు వారు ఆ దేశపు పంటను తినకూడదు. దీనిని బట్టి ప్రథమ ఫలముల పనను అల్లాడించుటయు, అందువలన ఏబది దినముల లెక్కింపు మొదలిడుటయు, పులియని రొట్టెల పండుగ దినముల మధ్యలో సంభవించియుండెను.

ఇతర లేఖనములు దీనిని రుజువుపర్చుచున్నవి,

**"ఇప్పుడైతే నిద్రించిన వారిలో ప్రథమ ఫలముగా మెస్సీయ మృతులలోనుండి లేపబడియున్నాడు...ప్రథమ ఫలము మెస్సీయ. తరువాత మెస్సీయ వచ్చినపుడు ఆయన వారు బ్రదికింపబడుదురు."(1 కొరింథీ 15:20,23)**

ఇందున్న సంబంధమును చూడుడి. మృతులలో నుండి లేపబడి నిత్య జీవము పొందబోవు వారిలో ప్రథమ ఫలము మెస్సీయ. యావెకు అర్పించిన ప్రథమ ఫలముల పన మాదిరిగ యషువ

కూడ ఆత్మల పంటకు ప్రథమ ఫలముగా తన్ను తాను సజీవునిగా తండ్రికి అర్పించుకొనెను.

అబీబ్ నెల పదునాలుగవ దినమున బుధవారపు అంతిమ ఘడియలలో యషువ పాతిపెట్టబడెను. ఆయన గురువారము పదునైదున, శుక్రవారము పదునారున, మరియు శనివారము పదినేడవ దినమున సమాధిలో నుండి లేచి అంతిమ గడియలలో తన్ను తాను కనబరచుకొనెను. ఈ సంభ వములు పులియని రొట్టెల పండుగ దినములో సంభవించెను (మత్తయి 26:17).

వాస్తవముగా మానవ పంట ప్రథమ ఫలములను అర్పించినది వారపు విశ్రాంతిదిన మరునటిరోజని తెలియుచున్నది. అది అబీబ్ నెల పదునారవ దినమున కాదని గ్రాహ్యమగుచున్నది.

**యూదులు మరియు వాడుకయైన తప్పుడు లెక్కలు**

పరిస్సయులు, వారి అపోహపు లెక్కింపునుబట్టి వచ్చిన పెంతెకొస్తును పరిశీలించుదాము.

లేవికాండము 23:16వ వచనమును వేర్వేరు రీతులుగా భాషాంతరము చేసిరి. ఉదాహరణముగా యూదీయ తర్జుమాలో, "ఏడవ వారము మరుసటి దినమునుండి ఏబది దినములు లెక్కింపవలెను" అని వ్రాయబడెను.

"ఏడు సబ్బాతులు" అని ఎన్నో తర్జుమాలు తెలుపుచుండగా, "ఏడు వారముల"తో లెక్కించినపుడు ఆ లెక్క వేరుగా నుండక పోదు. ఏడు వారములతో లెక్కించినపుడు, వారములో ఏదో ఒక దినమున ఏబదియవ రోజు వచ్చును.

పరిస్సయులు వారపు సబ్బాతు మరు దినము లెక్కించుట మాని, అబీబు నెల పదునారవ దినముతో లెక్కించుటకు నిర్ణయించిరి. ఇందునుబట్టి నెలలో ఏ దినమునైన పెంతెకొస్తు రాగలదు. అనగా సివాను నెల ఆరవ దినమున. అప్పుడప్పుడు మాత్రం ఏబదియవ దినము ఆదివారమునాడు రాగలదు. ఇది సరైనదేనా?

''సబ్బాతు''అను హెబ్రీయుల పదము 16వ వచనములో వాడబడినది. ఆ పదము 111 సార్లు వాడబడినది. కింగ్‌జేమ్సు అనువాదములో "సబ్బాతు" అను పదము 110సార్లు వాడబడినది. లేవికాండము 23:16లో వాబడినట్లు సబ్బాతుగాక, వారమునకు "షాబువ" అని హెబ్రి బాషల్లో పేర్కొనబడినది.

దీనిని బట్టి యూదుల తర్జుమాలు, లేఖనముల ప్రకారము కాకుండా, యూదుల ఆచారముల కనుగుణంగా చేయబడినవని తెలుస్తోంది. కావున ''ఏడవ వారం మరుసటి దినమునుండి'' అని చదువుటకు ఏ తర్జుమా కూడాను న్యాయసమ్మతంగా అనిపించదు.

అబీబునెల పదునారవ దినము ముగిసిన తరువాత యూదులు పెంతెకొస్తును ఆచరించేవారని చరిత్ర కారుడగు జోసేఫస్ వ్రాసెను. ఆయన దినములలో పరిసయ్యులకిది ఒక ఆచారము. పరిస్సయులలో ఒకడైన జోసీఫస్ వారి మతాచారమును గూర్చి వ్రాయుట సహజమైన విషయమే. పైన పేర్కొన్నట్టుగ ఇతర యూదీయ తెగవారు ఈ విషయములో పరిస్సయ్యులతో ఏకీభవించలేదు. ముఖ్యమయిన దేమనగా, పరిశుద్ధ గ్రంథము ఈ ఆచారము ను బలపర్చలేదుకూడా.

దమస్కు దారిలో మారుమనస్సు పొందినను, అపొస్తలుడైన పౌలు తన జీవితాంతము పరిస్సయునిగానే ఉండెను. ఇతర పరిస్సయులవలె పౌలు కూడ పెంతెకొస్తును ఆచరించిన వాడని అర్థమగుచున్నది. అయితే ఇది నిజమైయుండక పోవచ్చును. ఈ విషయములో ఆయన వారితో విభేదించియుండవచ్చు.

అనేకమైన ''పెద్దల ఆచారములు" పరిస్సయుల అలవాట్లు వాటిని మెస్సీయ ఖండించెను. పౌలు ఈ ఆచారములన్నియు పాటించెడివాడా? ఆయన మారుమనస్సు పొందిన పిదప ఈ ఆచారములను పాటించలేదు. మోషే, ప్రవక్తలు మరియు మెస్సీయ బోధనలను ఆయన అంగీకరించెను. "ఏడవ సబ్బాతు మరిదినమున ఏబదిదినముల లెక్క అంతమగునని మోషే యొక్క బోధయై యున్నది.

మరియు అపొస్తలుల కార్యములు 23:6వ వచనములో వ్రాయబడిన సంభవముల పిదప పరిస్సయులు ఈ ఆచారమును ప్రారంభించియుండవచ్చును.

**సరైన లెక్కను యూదయ చరిత్ర కారుడు రుజువుపర్చెను**

అబీబు మాసములో పదునారవ రోజు గడచిన తరువాత ఏబది దినములలో పెంతెకొస్తును ఆచరించి వ్రాసెను. ఇది మెస్సీయ తదనంతరము 100వ సంవత్సరము వరకు ఆయన జీవించెను. (హుయిూస్‌హు ఇన్ జ్యూయిష్టు హిస్టరీ, జాన్ కామె, డేవిడ్ మెకి కంపెని, 1974; "జోసీఫస్" పుటలు 229-232).

మెస్సయ శకము 31వ సంవత్సరములో మెస్సీయ మృతినొంది నప్పుడు అతడు (జోసీఫస్) పుట్టియుండ లేదు. క్రీ.శ. 70వ సంవత్సరములో యెరూషలేము పట్టణము నాశన మైనప్పటికి జోసీఫస్ 33 ఏండ్ల వయస్సు గలవాడు. రోమీయులపై తిరుగుబాటు చేసిన యూదులలో ఒకటి రెండు సంవత్సరములు ఇతడు స్వతంత్ర పోరాటకుడుగా నుండెను. తదుపరి అతడు రోమీయుల సైన్యమునకు లొంగిపోయి, యెరూషలేము పట్టణ నాశనమయినప్పుడు అచ్చటనుండెను.

ఈ సమాచారము చాలా ప్రాముఖ్యము. ఎందుకనగా, తదుపది సంవత్సరములలో రోమాపట్టణము లోయున్నప్పుడు యెరూషలేములో దేవాలయము నాశనమైన పిదప తన చరిత్ర గ్రంథమును అతడు రచించెను. (హు ఈజ్ హు ఇన్ జూయిష్ట్ హిస్టరి, పుట 314). ఇది మెస్సీయ మరియు అపొస్తలుడైన పౌలు కాలము తర్వాత జరిగెను.

జె.డి. డగ్లస్, ఈర్డమాన్స్ పబ్లిషింగ్ కంపెనీ, గ్రాండ్ రాపిడ్స్, మిశ్చిగన్ 1964; "పెంతెకొస్తు" పుట. 964 ప్రకటించబడిన ది న్యూ బైబిలు డిక్షనరీలో ఈ క్రింది వర్తమానము గలదు:

(లేవికాండము 23:15లో పేర్కొనబడిన వారపు సబ్బాతు)ను బట్టి పస్కాపండుగ అనంతరము ఏబదియవ రోజున సద్దూకయులు పెంతెకొస్తు పండుగను ఆచరించిరి. యావె ఆలయము నిలుచున్నంతకాలము వారు చేసిన లెక్కింపులు మతాచారములను సరైన పద్ధతిలో వుంచినవి. పరిస్సయులు మాత్రము లేవికాండము 23:15లో ''సబ్బాతును'' పులియని రొట్టెల పండుగగా భాషాంతరము చేసిరి. మెస్సయ శకము 70వ సంవత్సరము తరువాత వారు లెక్కించు విధానము యూదయ మతాచారమైనది. అందునుబట్టి నేటి యూదయ క్యాలండరులో పెంతెకొస్తు పండుగ వారములో వేర్వేరు రోజులలో

| **నీసాను/ఆదారు** | | | | | **మార్చి-ఏప్రిల్ 2007** | | |
|---|---|---|---|---|---|---|---|
| మొదటి దినము (ఆది) | రెండవ దినము (సోమ) | మూడవ దినము (మంగళ) | నాలుగవ దినము (బుధ) | ఐదవ దినము (గురు) | ఆరవ దినము (శుక్ర) | ఏడవ దినము (శని) | |
| | | 1<br>మార్చి-20 | 2<br>మార్చి-21 | 3<br>మార్చి-22 | 4<br>మార్చి-23 | 5<br>మార్చి-24 | |
| 6<br>మార్చి-25 | 7<br>మార్చి-26 | 8<br>మార్చి-27 | 9<br>మార్చి-28 | 10<br>మార్చి-29 | 11<br>మార్చి-30 | 12<br>మార్చి-31 | |
| 13<br>ఏప్రిల్-1 | 14<br>పస్కా<br>ఏప్రిల్-2 | 15<br>పు॥రొ॥ప॥ది-1<br>ఏప్రిల్-3 | 16<br>పు॥రొ॥ప॥ది-2<br>ఏప్రిల్-4 | 17<br>పు॥రొ॥ప॥ది-3<br>ఏప్రిల్-5 | 18<br>పు॥రొ॥ప॥ది-4<br>ఏప్రిల్-6 | 19<br>పు॥రొ॥ప॥ది-5<br>ఏప్రిల్-7 | |
| 20<br>పు॥రొ॥ప॥ది-6<br>ఏప్రిల్-8<br>1 | 21<br>పు॥రొ॥ప॥ది-7<br>ఏప్రిల్-9<br>2 | 22<br>ఏప్రిల్-10<br>3 | 23<br>ఏప్రిల్-11<br>4 | 24<br>ఏప్రిల్-12<br>5 | 25<br>ఏప్రిల్-13<br>6 | 26<br>ఏప్రిల్-14<br>7 | 1వా॥రి |
| 27<br>ఏప్రిల్-15<br>8 | 28<br>ఏప్రిల్-16<br>9 | 29<br>ఏప్రిల్-17<br>10 | 30<br>ఏప్రిల్-18<br>11 | | | | |

| **జీఫ్/ఇయ్యార్** | | | | | **ఏప్రిల్ - మే 2007** | | |
|---|---|---|---|---|---|---|---|
| మొదటి దినము (ఆది) | రెండవ దినము (సోమ) | మూడవ దినము (మంగళ) | నాలుగవ దినము (బుధ) | ఐదవ దినము (గురు) | ఆరవ దినము (శుక్ర) | ఏడవ దినము (శని) | |
| | | | | 1<br>ఏప్రిల్-19<br>12 | 2<br>ఏప్రిల్-20<br>13 | 3<br>ఏప్రిల్-21<br>14 | 2వా॥రి |
| 4<br>ఏప్రిల్-22<br>15 | 5<br>ఏప్రిల్-23<br>16 | 6<br>ఏప్రిల్-24<br>17 | 7<br>ఏప్రిల్-25<br>18 | 8<br>ఏప్రిల్-26<br>19 | 9<br>ఏప్రిల్-27<br>20 | 10<br>ఏప్రిల్-28<br>21 | 3వా॥రి |
| 11<br>ఏప్రిల్-29<br>22 | 12<br>ఏప్రిల్-30<br>23 | 13<br>మే-1<br>24 | 14<br>మే-2<br>25 | 15<br>మే-3<br>26 | 16<br>మే-4<br>27 | 17<br>మే-5<br>28 | 4వా॥రి |
| 18<br>మే-6<br>29 | 19<br>మే-7<br>30 | 20<br>మే-8<br>31 | 21<br>మే-9<br>32 | 22<br>మే-10<br>33 | 23<br>మే-11<br>34 | 24<br>మే-12<br>35 | 5వా॥రి |
| 25<br>మే-13<br>36 | 26<br>మే-14<br>37 | 27<br>మే-15<br>38 | 28<br>మే-16<br>39 | 29<br>మే-17<br>40 | | | |

| **సీవాన్** | | | | | **మే - జూన్ 2007** | | |
|---|---|---|---|---|---|---|---|
| మొదటి దినము (ఆది) | రెండవ దినము (సోమ) | మూడవ దినము (మంగళ) | నాలుగవ దినము (బుధ) | ఐదవ దినము (గురు) | ఆరవ దినము (శుక్ర) | ఏడవ దినము (శని) | |
| | | | | | 1<br>మే-18<br>41 | 2<br>మే-19<br>42 | 6వా॥రి |
| 3<br>మే-20<br>43 | 4<br>మే-21<br>44 | 5<br>మే-22<br>45 | 6<br>మే-23<br>46 | 7<br>మే-24<br>47 | 8<br>మే-25<br>48 | 9<br>మే-26<br>49 | 7వా॥రి |
| 10<br>మే-27<br>50 **పెంతెకొస్తు** | 11<br>మే-28 | 12<br>మే-29 | 13<br>మే-30 | 14<br>మే-31 | 15<br>జూన్-1 | 16<br>జూన్-2 | |
| 17<br>జూన్-3 | 18<br>జూన్-4 | 19<br>జూన్-5 | 20<br>జూన్-6 | 21<br>జూన్-7 | 22<br>జూన్-8 | 23<br>జూన్-9 | |
| 24<br>జూన్-10 | 25<br>జూన్-11 | 26<br>జూన్-12 | 27<br>జూన్-13 | 28<br>జూన్-14 | 29<br>జూన్-15 | 30<br>జూన్-16 | |

వచ్చుచున్నది.

యావే ఆలయము నిలిచియున్నంతకాలము బహిరంగమైన ఆరాధనను సద్దూకయులు క్రమపరచిరి. పస్కాపండుగ కాలమందు లేక పులియని రొట్టెల పండుగ అనంతరము వచ్చు వారపు సబ్బాతు మరుసటి దినము నుండి వారు లెక్కించుచు వచ్చిరి. మెస్సీయ మరియు అపొస్తలుల నియమైన బహిరంగ ఆరాధనలో పాల్గొనిరి. ఆ తర్వాతనే, క్రీ.శ 70వ సంవత్సరము పిదప పెంతెకొస్తు ఆచరణను పరిస్సయులు మార్చగలిగిరి.

ఇది అపొస్తలుడైన పౌలు కాలము తరువాత జరిగినది. యావే ఆలయము నాశనమునకు మూడేండ్ల ముందుగ అనగా క్రీ.శ 67వ సంవత్సరములో ఉరితీయబడెను. తన కాలములో యూదులందరు ఏనియమము ప్రకారము పెంతెకొస్తును ఆచరించిరో దానిని పౌలు కూడా పాటించెను. ఇది వారపు సబ్బాతు అనంతరము లెక్కించినది. అపొస్తలుల కార్యములు రెండవ అధ్యాయమును చదివినపుడు విశ్వాసులు మరియు అవిశ్వాసులైన యూదులలో ఈ నియబద్ధమైన ఆరాధన యందు ఐక్యతగలదని స్పష్టమగుచున్నది.

పెంతెకొస్తు పండుగ కాలమును గూర్చి పరిస్సయుల ఆచారము ఏమిటో పరిస్సయుడైన జోసీఫస్ వివరించెను. (యాంటిక్విటీస్ ఆఫ్ ది జ్యూస్ బుక్ 3, అధ్యాము 10, 5 మరియు 6వ వచనములు). ఈ చరిత్రలోనే యూదులు వేర్వేరు లెక్కింపు ప్రకారము ఎట్లు పెంతెకొస్తును పాటించిరో చరిత్రలో జోసీఫస్ లిఖించెను (బుక్ 13, 8వ

## సంపాదకీయం

అబద్ధ బోధకులు కోకొల్లలుగా ఉన్న రోజుల్లో మనం ఉన్నాం. ఇప్పుడు అందరూ బోధకులే. నిజంగా పరమతండ్రి చేత పిలవబడినవారు లేక ఏర్పాటుచేయబడిన వారెవరో విశ్వాసులే గ్రహించలేని స్థితిలో ఉన్నారు. బోధకులుగా ఉండవద్దని బోధకులకు కఠినమైన తీర్పు ఉన్నదని (యాకోబు 3.1) బైబిలు ఖండితంగా చెప్పుచున్ననూ ప్రతీవాడూ పుల్‌పిట్ ఎక్కి బోధించాలనే కోరుకుంటున్నాడు. బైబిల్ ప్రకారం వెయ్యిమంది అబద్ధ బోధకులుంటే నిజమైనవాడు ఒక్కడు వుంటాడు . 850 మంది అబద్ధ బోధకులుంటే 1 ఏలియా ఉన్నాడు. 400మంది అబద్ధ ప్రవక్తలుంటే ఒక మీకాయా ఉన్నాడు. తరతరములలోను, కాలములలోను ఇదే స్థితి కొనసాగుతూ వచ్చింది. ఇప్పుడు ఇంతే : ప్రతివాడూ బోధచేయడానికే ఆరాటపడుతున్నారు గనుకనే ఈ అబద్ధికులపై పోరాటం మాకు తప్పడం లేదు. యషువ మెస్సీయ సేవ చేయడానికి కొన్ని అర్హతలు అవసరమన్నాడు లూకా 14:25-35. ఈ అర్హతలు కలిగి సేవకు ఎవడూరాడు. కానీ కొంచెం చదువువున్న, లేక చిన్న ఉద్యోగమున్నా, పాటపాడగలిగినా, మాటచెప్పగలిగినా వెంటనే పుల్‌పిట్ ఎక్కేసి పెద్దఫోజులు ఇస్తూవుంటారు. కుర్రకారు దగ్గరనుండి గోతికి వెళ్ళే ముసలాడి వరకు బోధచేయడానికే ఆరాటపడుతున్నారు. ఒక కుర్రకుంక 1పేతురు 2:9, తీసి ప్రతివాడూ యాజకుడే అని అంటున్నాడు. దీనికితోడు ప్రకటన 1:6, నిర్గమ 19:6 కూడా చదవండి. ప్రతీవాడు యాజకుడే అయితే, ప్రతివాడూ రాజే అయితే, ప్రతీవాడు బోధకుడే అయితే మరి ఎఫెస్సీ 4:13, హెబ్రీ 13:7,17 సంగతి ఏమిటి? అని అడిగితే మాట్లాడడు. సరే, నీకు నిజంగా ఎలోహీం సేవచెయ్యాలనే మనస్సుంటే, అంత భారము బాధ్యత ఉంటే సువార్తకి రమ్మని పిలిస్తేరాడు. సువార్తచేయువాడు సువార్తవలన బ్రతకాలి (1 కొరింథీ 9:14) అబ్బే, ఈవాక్యం వాడికి అవసరలెద్దు. తండ్రి, తల్లి సంపాదించిందిగానీ లేక వాడికి వాడుగా సంపాదించుకొంటున్న సొమ్ముతో గాని (యెషయా 4:1) జీవిస్తాడు. పరమతండ్రి ఇచ్చేసొమ్ముతో ఈవేశ్యకుమారునికి సంబంధం లేదు గాని పరమతండ్రిని గూర్చి వీడు యాజకులకు(కాపరులకు) బోధిస్తాడట. వీడు ఏదో వెబ్‌సైట్ చూసి రాంగ్‌రూట్‌లో వస్తే వీడికి జడిసేది ఎవడు ? వాక్యం ఎరుగని దద్దమ్మలు తల ఊపుతారే గాని వాక్యం తెలిసినవాడెవడూ ఇట్టివానిని సహించడు. ఇలాంటి చెత్తగాళ్ళు (యిర్మియా 23:27) బోధించే వాక్యం ఏమిటి? వాక్యం బోధించి బ్రతకలేక సంస్థలలో బానిసలుగా జీవిస్తున్నారు. వాక్యం బోధించి బ్రతకలేక ఉద్యోగాలు చేస్తున్నారు. వాక్యం బోధించి బ్రతకలేక వదిలిపెట్టిన ఉద్యోగం కోసం పరుగెడుతున్నారు. (యోహాను 21:3) ఉద్యోగం కోసం ఎన్ని గంటలైనా ప్రభుత్వానికి దాసత్వం చెయ్యగలరు గాని పరమతండ్రికి దాసులుగా జీవించలేరు. ఇలాంటి అక్రమస్తులు పుల్‌పిట్ ఎక్కుచున్నందుననే ఇలాంటి సమస్యలు ఎదురవుతున్నాయి. పుల్‌ఫిట్ ఎవడు ఎక్కాలో తెలిస్తే, అది ఎవరికి తండ్రి యిచ్చాడో వారు తప్పమిగతా వాళ్ళు ఎవరూ ఎక్కసాహసించరు. గోతిలో ఉన్నవానిని పైకి లేపగలిగినవాడే (Pulling from pit) పుల్‌ఫిట్ ఎక్కాలి గాని, పుల్‌ఫిట్ ఎక్కి ఇంకా గోతిలోనికి (Pulling into deep pit) నెట్టేవాడు కాదు.

సత్యాన్ని బోధిస్తున్నామని చెప్తున్న సబ్బాతీయులలో చాలా చెత్తగాళ్ళు బోధకులుగా చలామణి అవుతూ, మాతాత గొప్ప సబ్బాతీయుడు, మాబాబు గొప్ప సబ్బాతీయుడు అని చచ్చిన వారిని స్మరించుకుంటున్నారే గాని బ్రతికి ఉండి వీళ్ళు ఏమీ చెయ్యలేక పోతున్నారు. కాఫీ ప్రసంగాలు (యిర్మియా 23:30) చెయ్యడమే గాని ధైర్యంగా స్వంతంగా ప్రసంగాలు చెయ్యలేకపోతున్నారు. ఈ చెత్తగాళ్ళకు ఏదో ప్రాముఖ్యత కావాలని, (Yahweh= యావె) అని స్వచ్ఛంగా పలకలేక యహ్‌వే అని ఒకడు, యఃహవ అని ఇంకొకడు, యావ అని మరొకడు పలుకుతూ పరమతండ్రి పేరుకే కళంకం తెస్తున్నారు. అసలు క్రొత్త నిబంధనలో **"సున్నతి"** కి సంబంధించిన వాక్యాలు ఎన్ని ఉన్నవో తెలియని పిచ్చి సన్యాసులు సున్నతి - సున్నతి అంటూ ఎందుకు ఏడుస్తున్నారో నాకే అర్థం కాదు. ఎక్కడో ఒకో ముక్క పట్టుకుని తోకలు తెంపుకున్న కోతుల్లా సున్నతి చేయ్యించుకుని సున్నతి పొందాలంటూ చచ్చు, పుచ్చు బోధలు చేస్తున్నారు. - మీరు చేయ్యించుకోవలసింది శరీరసున్నతి కాదు గాని సహోదరుడ్ని చూసి ఓర్వలేని మీ హృదయ కాఠిన్యమునకు సున్నతి చెయ్యించుకోండి. మీరు చెప్పేతప్పుడు బోధకు, మీరు చేసే చెత్త ప్రచారమునకు, మీరు వినే పనికిమాలిన మాటలకు సున్నతి అవసరం. అది మీరు చెయ్యించుకోండి. శరీరమునుబట్టి ఉప్పొంగకండి (గలతీ 6:13). ఆత్మకు ప్రాముఖ్యతయిచ్చి శరీరక్రియలనుచంపివేసుకోండి (గలతీ 4:29). గుంట నక్కల్లాగ, కపట సహోదరుల్లా ఎదుట ఒకరకంగాను, వెనుక వేరొకరకంగా జీవించకండి. మీకు నిజంగా వాక్యంలో దమ్ము/శక్తి ఉంటే ముఖాముఖిగా రండి. సున్నతి ఎందుకు చేయించుకోవాలో? ఎవరు చెయ్యాలో, సున్నతికిముందు తమరు ఏమిచేయాలో నాకు వాక్యప్రకారం ఋజువుచేయండి. మాతాత సబ్బాతీయుడు, మా బాబు (తండ్రి) సబ్బాతుడు, మేము సబ్బాతు వంశీకులం అనే సొల్లు కబుర్లు చెప్పకండి. పారంపర్య సబ్బాతీయుల్లారా! మీ దగ్గర సరుకు (వాక్యం) లేదు గానీ చెత్త మీమనస్సులో బాగానే ఉంది. వాక్యంలో దమ్ము-శక్తి ఉన్న సబ్బాతుడు నాకు ఇంతవరకు ఎవడూ కనబడలేదు. అసలు ఎవడైనా ఉన్నాడా? ఉంటే రండి కలసిపనిచేద్దాం! ఎందుకు మీరు నక్క జిత్తుల నాటకాలు ఆడుతున్నారు? మీకు తెలిసిన వాక్యజ్ఞానం ఎంత? కనీస గౌరవ మర్యాదలు కూడా మీకు తెలియవు. మీకంటే వాళ్ళే (ఎవరో మీకు తెలుసుకదా?) చాలా బెటర్. వాళ్ళకి యావె భయం ఉంది: సత్యం వాళ్ళకి తెలియకపోయిన గాని గౌరవ మర్యాదలు తెలుసు. మీకు పనికిమాలిన గర్వం, అహంకారం తప్ప ఏమీ తెలియదు. మీరు చెత్తకుండీలను పోలివున్నారు. ఇలాంటి చెత్తగాళ్ళను వాక్యబడితె తీసుకుని చావబాదితేనే గాని సబ్బాతు సంఘాలలో సత్యం నిలబడదు. వీళ్ళు ఎంత సేపూ దొంగబోధలు చెయ్యడమేగాని ధైర్యంగా బోధించే దమ్ము, వాక్యములు చూపెట్టగల సత్తా వీళ్ళకు లేదు. వీరంతా నకిలీ సబ్బాతీయులు.

ఇంకోరకం సబ్బాతీయులున్నారు. వీళ్ళకోసమే **"పెంతెకోస్తు పండుగ దినమును లెక్కించుట ఎట్లు?"** అనే వ్యాసం వ్రాయబడింది. ఈ సం॥ము పెంతెకోస్తు పండుగ మే 27 ఆదివారం వస్తే, వీరు మే 23 బుధవారం చేసారు. ఏదో గుడ్డు వచ్చి పిల్లను ఎక్కిరించిందన్నట్లు ఎంతసేపూ విదేశీ వెబ్‌సైట్‌ల మీద ఆధారపడుతున్న మీకు విదేశీయుల్లోనే సత్యమైన వారి వెబ్‌సైట్ నుండి ఋజువులు చూపిస్తున్నాము చూడండి. మరీ బుద్ధి, జ్ఞానము లేని కంచర గాడిదల్లా గుడ్‌ఫ్రైడే - ఈస్టర్ సన్‌డే కి పెంతెకోస్తు పండుగను ముడిపెట్టకండి. గుడ్‌ఫ్రైడే - ఈస్టర్ సన్‌డే అనే తప్పుడు సిద్ధాంతం ఎప్పటిది ? పెంతెకోస్తు పండుగ ఎప్పటిది తమకు అర్థం కావడం లేదా? అజ్ఞానం వలన చేసినా శిక్షతప్పదు. అని ధర్మశాస్త్రం చెపుతుంది. నిజం చెప్పిన తర్వాత అబద్ధాన్ని వెంబడిస్తే మరీ ఘోరంగా ఉంటుంది పరిస్థితి (యోహాను 15:22, లూకా 12:47, 48, హెబ్రీ 10:26,27). గనుక కాపీ బోధ, కాపీ ప్రసంగాలు, కాపీలు చేసి పత్రికలు వ్రాయడం మానెయ్యండి. అయినా మీ కొరకు అభిషేకించబడిన యాజకుడుండగా మీకెందుకీ దురద? మీరు పుల్‌పిట్‌లు ఎక్కడం మానేసి, ఆయన చెప్పినట్లు మీరు వినండి, నడవండి. సబ్బాతు సమాజములలో విభేదాలు తీసుకురాకండి. స్వంత అభిప్రాయములు, సోది తెలివితేటలు మానేసి వాక్య జ్ఞానం కలిగి జీవించండి. దయచేసి 2 పేజీలోని క్యాలెండరు పటమును పరిశీలించండి. ఈ సం॥ము మార్చి 20న నీసాను 1 అంటే బైబిలు క్యాలెండరు ప్రకారం క్రొత్త సం॥ము ఆరంభమైనది. పస్కా అంటే నీసాను 14 ఏప్రిల్ 2న వచ్చింది. నీసాను 15 నుండి 21 అంటే ఏప్రిల్ 3 నుండి 9 వరకు) పులియని రొట్టెల పండుగ దినములు. పస్కాలోని సబ్బాతు విశ్రాంతిదినము నీసాను 19 ఏప్రిల్ 7వ తేదీ.

| | |
|---|---|
| 1. నీసాను 20 - 26 (ఏప్రిల్ 8-14) | 1వ విశ్రాంతిదినం |
| 2. నీసాను 27 - జీప్ 3 (ఏప్రిల్ 15-21) | 2వ విశ్రాంతిదినం |
| 3. జీప్ 4-10 (ఏప్రిల్ 22-28) | 3వ విశ్రాంతిదినం |
| 4. జీప్ 11-17 (ఏప్రిల్ 29 మే 5) | 4వ విశ్రాంతిదినం |
| 5. జీప్ 18-24 (మే 6-12) | 5వ విశ్రాంతిదినం |
| 6. జీప్ 25-సీవాన్ 2 (మే 13-19) | 6వ విశ్రాంతిదినం |
| 7. సీవాన్ 3-9 (మే 20-26) | 7వ విశ్రాంతిదినం |

సీవాన్10 = మే 27 పెంతెకోస్తు దినము. ఇది ఎల్లప్పుడు వారములోని మొదటిదినముననే వస్తుంది.

లేవీ 23:10,11,15,16 వచనములలోని ప్రకారము విశ్రాంతిదినము మరుదినమునుండి లెక్కించవలెను (విశ్రాంతిదినము మరుదినము ఏప్రిల్ 8న వచ్చినది. ఏడవ విశ్రాంతిదినపు మరుదినమున లెక్క అంతమగును (ఏడవ విశ్రాంతి దినపు మరుదినము మే 27న వచ్చినది) పాపం ఈ పిచ్చిపుల్లయ్యలు అనుకుంటున్నట్లు 15వ తేదీ పు॥రొ॥ మొదటి విశ్రాంతిదినం తర్వాత నుండి లెక్కపెడుతున్నారు. వాక్యం అలాచెప్పడంలేదు. విశ్రాంతిదినము మరుదినమునుండి అని అన్నాడే గాని పు॥రొ॥ప॥ మహావిశ్రాంతిదినమైన మరుదినము నుండి అనిలేదు. అటులనే, ఏడవ విశ్రాంతిదినపు మరుదినమున అంటే మే 23న ఏ ఏడవ విశ్రాంతిదినపు మరుదినము వచ్చినది?

ఇక్కడ విశ్రాంతిదినము ఏది? పప్పులో అడుగువేసినది వారా? మేమా? గనుక వాక్యమును చాలా జాగ్రత్తగా చదివి గ్రహించవలసినదిగా కోరుచున్నాము. గనుక ఈ సం॥ము మే 23 బుదవారం పెంతెకొస్తు పండుగను ఆచరించినవారు వాక్యవిరోధ సబ్బాతీయులు.

సదా ఆయన సేవలో, బ్రదర్ ఐజక్ ఇ.కుసుమ.

అధ్యాయము 4వ వచనము). క్రీ.శ. 134 నుండి 104 సంవత్సరముల కాలములో ఆయన దానిని వ్రాసియుండెను.

దమస్కు వాస్తవ్యుడైన నికోలాస్ అను మరొక చరిత్రకారుని వ్రాతలనుండి జోసీఫస్ వ్రాయుచు: "అంతియోకస్... అక్కడ రెండుదినములు ఉండెను. యూదుడైన హైర్కనుస్ కోరిక మేరకు అతను అక్కడ నుండెను. ఎందువలెననగా, వారి పితరుల వద్దనుండి వారికి సంప్రాప్తించినది. యూదుల చట్టము వారి ప్రయాణం కొనసాగనీయదు. ఆ పండుగయే పెంతెకొస్తు. అది సబ్బాతు మరుదినమున వచ్చినది."

బైబిలు గ్రంథము పెంతెకొస్తు కొరకు లెక్కించుట సబ్బాతు మరుదినము నుండి ప్రారంభించి, సబ్బాతు మరుదినమున ముగియవలెనని తెలుపుచున్నది (లేవి 23:16). మరియు "యావే ఆలయము నిలిచియున్నంత వరకు" ఈ ఆచారము అమలులోయున్నదని బైబిలు నిఘంటువు కూడ తెలుపుచున్నది. వీటిని బట్టి తుదకు నిశ్చయింపబడిన అభిప్రాయములు స్పష్టముగా కనబడుచున్నవి.

యావె ఇచ్చిన ఆది ధర్మశాస్త్రము, పాతనిబంధన మరియు క్రొత్తనిబంధనయు కలిపి, అపొస్తలుల కాలమందు, మరియు నేడుకూడ, సబ్బాతు మరుదినమున పెంతెకొస్తు కొరకు లెక్కించుట ఆరంభించి, ఏడవ సబ్బాతు మరుసటి రోజున ముగింపుచేయుడని నిస్సందేహముగా తెలుపుచున్నది.

### సంక్షేపము

ఏడవ సబ్బాతు మరుదినము వరకు ఏబది దినములు లెక్కించవలెనని దైవ గ్రంథము తెలుపుచున్నది.

"యావే ఆలయము నిలిచియున్నంతవరకు" ఇది యూదుల మతాచారము.

యషువ మరియు ఆయన అపొస్తలుల కాలములలో ఈ ఆచరణలో ఐక్యత గలదని పరిశుద్ధ గ్రంథములు తెలుపుచున్నవి.

యావే ఆలయము శిథిలమైన పిదపనే ఈ ఆచారములో మార్పువచ్చి, అబీబునెల పదునారవ తేదీన లెక్కించుట ఆరంభమాయెను.

పరిస్సయుడగు జోసీఫస్ తన తెగకు చెందిన ఆచారములను గూర్చి వ్రాసియుండెను. అంతేగాక యూదుల పురాతనాచారముల ప్రకారము వారపు సబ్బాతు మరు దినమునుండి పెంతెకొస్తు పండుగ లెక్కించుట వాడుకలోయున్నట్లు ఆయన లిఖించెను.

ప్రియపాఠకులకు షలోమ్,

పరమతండ్రి ప్రేమనుబట్టి కొన్ని, కొన్ని ప్రదేశములలో సమాజములు ఏర్పాటు చేయుటకు తీర్మానించుట జరిగినది. మీరువున్న ప్రదేశములకు దగ్గరలో సమాజమును ఏర్పాటు చేయుటకొరకు సహకరించవలసినదిగా కోరుచున్నాము. సమాజములు లేనివారు, సహవాసమునకు దూరముగా ఉన్నవారు మాతో సంప్రదించండి.

మీ వీలునుబట్టి మీకు సహవాసము ఏర్పాటు చేయగలము. అటులనే పత్రికకు సకాలములో చందా చెల్లించి పొందవలసినదిగా కోరుచున్నాము. సత్యసంబంధికులు అందరూ పత్రికను ప్రోత్సహించి తగిన సహకారము అందించవలసినదిగా కూడా కోరుచున్నాము.

మెస్సయ ప్రేమతో,
ఎడిటర్ & పబ్లిషర్

### నాజీవితం నీవే గదా!

*రచన, స్వరకల్పన : బ్రదర్ ఐజక్ ఇ. కుసుమ*

జీవితం ఉన్నంతవరకు నీకై సేవచేస్తా
జీవితం ముగిసిందంటే నీతోనేను ఉంటా
ఆయుష్షు ఉన్నంతవరకు నిన్నే ఆరాదిస్తా
ఆరోగ్యం ఉన్నంతవరకు నీకై తిరుగుతుంటా
నీవే నామర్మం - నీవే నాధర్మం
నీవే నాసర్వం - నీవే నాగర్వం ॥జీవితం॥

1. నీవు నన్ను చూచువరకు నీకై కాచిఉంటా
నీవు నన్ను పంపువరకు నీకై వేచిఉంటా
నీవే నామర్మం - నీవే నాధర్మం
నీవే నాసర్వం - నీవే నాగర్వం ॥జీవితం॥

2. ఎవ్వరేమి అంటుఉన్నా నిన్నే చూస్తూఉంటా
ఎవ్వరేమి చేస్తుఉన్నా నిన్నే స్మరిస్తూఉంటా
నీవే నామర్మం - నీవే నాధర్మం
నీవే నాసర్వం - నీవే నాగర్వం ॥జీవితం॥

3. సమస్యలు ఎన్నిఉన్నా సమాధానం నీవేగదా!
సంకటాలు ఎన్నిఉన్నా సంతోషం నీవే గదా!
నీవే సొగసరి - నీవే గడసరి
లేరు నీకు సరాసరి - నీవే సిరి,గురి ॥జీవితం॥

# వ్యభిచారులైన చెడ్డతరమువారు సూచకక్రియను అడుగుచున్నారు

బ్రదర్ పి. రాజు

**వ్యభిచారులైన చెడ్డతరము వారు సూచక క్రియను అడుగుచున్నారు**

అప్పుడు శాస్త్రులలోను, పరిసయ్యులలోను కొందరు బోధకుడా, నీవలన ఒక సూచక క్రియ చూడగోరుచున్నామని ఆయనతో చెప్పగా ఆయన ఇట్లనెను. “వ్యభిచారులైన చెడ్డతరము వారు సూచక క్రియలను అడుగుచున్నారు. ప్రవక్తయైన యోనాను గూర్చిన సూచకక్రియయేగాని మరి ఏ సూచకక్రియయైనను వారికి అనుగ్రహింపబడదు.” సర్వశక్తిమంతుడైన యావె శరీరధారిగా ఉన్నప్పుడు ఆయన ఎన్నో అద్భుతాలను, మహాత్కార్యాలను చేసాడు. చూడలేనివారికి చూపును, నడవలేని వారికి నడిచేశక్తిని ఇచ్చాడు. చనిపోయిన వారిని బ్రతికించాడు. అనేక రోగముల చేత బాధపడుచున్నవారిని స్వస్థపరిచాడు. ఈ కార్యములన్నియు ఆయన సర్వశక్తిమంతుడని, జీవాధిపతియని ఋజువుచేయుచున్నవి. కాని వారు ఇంకనూ సూచకక్రియ చేయమని అడుగుచున్నారు. వారు ఆయన యందు విశ్వాసముంచలేదు. ఆయనను శోధిస్తున్నారు. కాని పరిశుద్ధ గ్రంథములో వ్రాయబడిన విధంగా కొందరు వ్యక్తులు ఆయన చేసిన ఆశ్చర్యకార్యాలను, అద్భుతాలను చూడకపోయినను ఆయన యందు విశ్వాసముంచారు. వారిని గురించి మనం చూద్దాం.

యెహోషువ నాయకత్వంలో ఇశ్రాయేలీయులు యెరికో పట్టణాన్ని నాశనము చేయుటకు ముందు ఆ పట్టణాన్ని వేగు చూసిరమ్మని ఇద్దరు మనుష్యులను పంపాడు. వారు రాహాబు అనే వేశ్య ఇంట దిగగా, ఆ వేశ్య తన ప్రాణమును పణంగా పెట్టి వారిని రక్షించింది. వారు క్షేమముగా దేశము దాటి వెళ్ళేలా చేసింది. ఈ సందర్భంగా ఆమె యావెను గూర్చి ఇచ్చిన సాక్ష్యం చూడండి. “మీ ఎలోహీం అయిన యావె ఆకాశమందును, క్రింద భూమియందును సర్వశక్తిమంతుడే. మీ ఎదుట ఎట్టి మనుష్యులకైననూ ధైర్యమేమాత్రము ఉండదు.” (యెహోషువ 2:11,12) ఎంత విశ్వాసం!. సర్వశక్తి మంతుడు మోషే ద్వారా ఐగుప్తులో చేసిన అద్భుతములను, ఎఱ్ఱసముద్రము నీరును ఏలాగు ఆరిపోజేసెనో, అమోరీయుల రాజులైన సీహోనుకును, ఓగునకును ఆయన ఏమిచేసెనో కేవలం ఆమె ఇతర యెరికో ప్రజలందరివలె విన్నది. ఆమె మాత్రమే ఆయన సర్వశక్తిమంతుడు అని నమ్మింది. మిగతా ప్రజలు నమ్మలేదు. కాబట్టి యెహోషువ యెరికోను సమూల నాశనము చేసినపుడు రాహాబును ఆమె ఇంటి వారందరును రక్షింపబడిరి. కాని ఆమె ఏ ప్రజల యొక్క రక్షకుడ్ని గురించి సాక్ష్యమిచ్చెనో ఆ ప్రజలు మాత్రం వారి ఎలోహీమును నమ్మలేదు. వారికొరకు గొప్ప అద్భుత కార్యములను చేసి వారిని ఐగుప్తులో నుండి విడిపించి ఎఱ్ఱసముద్రమును పాయలు చేసి వారిని క్షేమంగా దాటించి అదే సముద్రములో వారి శత్రువులను ముంచి వేసిన యావెను వారు నమ్మలేదు. వారి ప్రయాణ కాలమంతటిలో పగలు మేఘస్తంభముగాను రాత్రి అగ్ని స్తంభముగాను ఉండి వారిని నడిపించెను. వారి బట్టలు చిరగలేదు, వారి జోళ్ళు అరిగిపోలేదు. వారికొరకు బండనుండి నీళ్ళు రప్పించెను. ఎలోహీం దూతలు తినే మన్నాను వారికి అనుగ్రహించెను. కాని ఆ ప్రజలు పదిమారులు ఆయన మీద తిరుగుబాటు చేసిరి. ఎంత దురదృష్టకరమైన సంగతి! ఆ విధంగా నమ్మని వారు అరణ్యములోనే చనిపోయిరి. ఇవేమి చూడని వేశ్య కేవలం విని ఆమె హృదయమందు విశ్వసించింది. తద్వారా ఆమె మాత్రమే గాక తన కుటుంబం వారందరును రక్షింపబడ్డారు.

మన రక్షకుడైన యషువ మెస్సియ సమరయ మార్గాన వెళ్తూ సుఖారను ఒక ఊరికి వచ్చెను. అక్కడ ఆయన ఒక సమరయ స్త్రీతో సంభాషించెను. ఆమె ప్రశ్నలకు సమాధానమిచ్చెను. ఆ స్త్రీతో, వెళ్ళి నీ పెనిమిటిని తీసుకొని రమ్మని చెప్పెను. ఆ స్త్రీ, నాకు పెనిమిటిలేదని చెప్పగా నీకు అయిదుగురు పెనిమిటులు ఉండిరి అని చెప్పగా ఆ స్త్రీ ఆయన ప్రవక్త అని, రాబోవు మెస్సియ్య ఈయనే అని నమ్మి ఆయన యందు విశ్వాసముంచెను. వెంటనే ఊరిలోనికి వెళ్ళి ఆయనను గురించి సాక్ష్యమిచ్చెను. రాబోవు మెస్సియ ఈయనే అని ప్రకటించెను. ఆమె సాక్ష్యమును బట్టి సమరియులలో అనేకులు ఆయనయందు విశ్వాసముంచిరి. ఆయన ఆస్త్రీ యెదుట ఎటువంటి అద్భుతకార్యాలు చేయలేదు. కాని ఆ స్త్రీ, ఆయన చెప్పిన మాటలను బట్టి ఆయన ప్రవక్త అని గ్రహించింది. మెస్సియ అని అంగీకరించింది. అయితే ఆయన స్వకీయులు మాత్రం ఆయనను నమ్మలేదు. కాబట్టి ఆయన ఎవరో వారికి అర్థం కాలేదు. మెస్సియ ఒకసారి ఆయనను గురించి ప్రజలు ఏమనుకుంటున్నారని శిష్యులను అడిగినప్పుడు వారు, నీవు ఏలియా వనియు బాప్తిస్మమిచ్చు యోహాను మృతులలోనుండి లేచాడనియు, ప్రవక్తలలో ఒకడనియు ప్రజలు అనుకుంటున్నారని వారు చెప్పిరి. ఆ స్త్రీ అయితే ఆయన మెస్సియ అని సాక్ష్యమిచ్చింది. ఎంతవిచిత్రం! ధర్మశాస్త్రంలో ఉద్దండులైన శాస్త్రులు, పరిసయ్యులు, ప్రధాన యాజకుడు మాత్రం ఆయనను ‘బయెల్జెబూలు’ అన్నారు. “నీవు సాతాను అధికారముతో దెయ్యాలు వెళ్ళగొడుతున్నావు,” అన్నారు. ఆయన తమ ఎలోహీం అని గ్రహించక నీవు ఎలోహింతో సమానం చేసుకొంటున్నావు అని నిందించారు. ఆయన ఎన్నో గొప్పసంగతులను బోధించినా, ఎన్నో అద్భుతాలు చేసినా వారు ఆయనను తమ రక్షకునిగా మెస్సియగా ఆయనను అంగీకరించలేదు (మత్తయి 26:63-65). ఇవేమి తెలియని ఆ స్త్రీ మాత్రం ఆయననను మెస్సియగా అంగీకరించింది.

సుంకపు గుత్తదారుడును, ధనవంతుడైన జక్కయ్య కూడా యషువ గురించి వినడమేగాని ఆయన చేసిన అద్భుత కార్యములను చూడలేదు. అయినను ఆయన యందు విశ్వాసముంచి ఆయనను ఎలాగైన చూడాలని మేడి చెట్టెక్కాడు. యషువను సంతోషంతో చేర్చుకొన్నాడు. ఆ క్షణమందే మారుమనస్సుపొందాడు. పాపియని మనుష్యులచే ముద్రవేయబడిన జక్కయ్య అబ్రహాం కుమారుడు అయ్యాడు. రక్షణకు వారసుడయ్యాడు. అబ్రహాం సంతానము అని గర్వపడుతున్న శాస్త్రులు, పరిసయ్యులు, యాజకులు మాత్రం సున్నంకొట్టిన సమాధులయ్యారు. ఇలా సర్వశక్తిమంతుడు చేసిన ఆశ్చర్య కార్యములను అద్భుతాలను చూడకుండానే కొంతమంది ఆయనను విశ్వసించారు. ఆయన ఎవరైనది గ్రహించారు. ఆయన చేత ఆశీర్వదింపబడ్డారు.

నేటి పరిస్థితి చూసినట్లయితే స్వస్థత అనే విషయం ఒక లాభసాటి వ్యాపారంగా మారింది. ‘‘స్వస్థత మహాసభలు” అని బోర్డులు పెట్టి, బేనర్లు కట్టి మీటింగులు నిర్వహిస్తున్నారు. స్వస్థత కేంద్రాలు అంటున్నారు. 24 గంటలు స్వస్థతకోసం ప్రార్థనలు చేస్తున్నాం అంటున్నారు. ప్రత్యేకించి స్వస్థత కోసం ఒక దినమును ఏర్పాటుచేసి ఆరోజు స్వస్థత కోసం ఆరాధన అంటున్నారు. ఈ విధంగా ఎవరికి తోచిన విధంగా వారు ప్రజలను ఆకర్షిస్తున్నారు. వీటికి ఆకర్షితులై ప్రజలు ఆయా సభలకు, ఆరాధనకు తండోపతండాలుగా వెళ్తున్నారు. స్వస్థతలు పొందుచున్నారు. ఆ తర్వాత వీరిలో చాలామంది ఆయనను వెంబడించరు. ఈ జనాలకు కావల్సింది శారీరక స్వస్థత, ఈ లోకంలో జరగాల్సిన మేలులు. బోధకులకు కావల్సింది, ప్రజలు ఇచ్చే కానుకలు. అంతే! వాక్యము ఎవరికీ అక్కర్లేదు. **“ఆయన రాజ్యమును, నీతిని మొదట వెదకండి!”** అని యషువ మెస్సియ చెబుతుంటే అవి మాత్రం వదిలేసి ఈలోక సంబంధమైన వాటి కొరకు ఈ ప్రజలు ప్రాకులాడుచున్నారు. అసలు స్వస్థత ఎలా పొందగలం అని చూస్తే స్వస్థత కేవలం విశ్వాసం మీదనే ఆధారపడి ఉంది. యషువ మెస్సియ శరీరధారిగా ఉన్న కాలంలో ఆయన యందు విశ్వాసం ముంచి చాలామంది స్వస్థతలు పొందారు. వారిలో కొందరిని చూద్దాం.

> యషువయే వాక్యము, యషువయే సత్యము. కాబట్టి సత్యమైన వాక్యమును తెలుసుకొని ఆ వాక్య ప్రకారం జీవించండి. నిత్యజీవంలో ప్రవేశించండి

1. రక్తస్రావంగల స్త్రీ
   మత్తయి 9:20-22
2. ఇద్దరు గుడ్డివారు
   మత్తయి 9:27-31
3. గెన్నెసరెతు దేశంలోని రోగులు
   మత్తయి 14:34-36
4. కనాను స్త్రీ
   మత్తయి 15:21-28
5. శతాధిపతి దాసుడు
   లూకా 7:9-11

ఈ విధముగా ఎంతోమంది ఆనాడు ఆయన యందు విశ్వాస ముంచి స్వస్థత పొందారు. ఈనాడు కూడా ఎంతోమంది ఆయనయందు విశ్వాసం ఉంచడం వల్ల తమకున్న రోగాల నుండి, బాధల నుండి, ఇబ్బందుల నుండి విముక్తి పొందుచున్నారు. ఈ ఘనత అంతా ఆయనకే దక్కాలి. కాని ఈ ప్రజలు ఫలానా వారు ప్రార్థన చేయడం వల్లనే స్వస్థత జరిగింది అని నమ్ముతున్నారు. వారి కాపరులను అత్యధికంగా ప్రేమిస్తున్నారు. లెక్కలేనన్ని కానుకలు సమర్పించుకొంటున్నారు. ఈవిధంగా పరమతండ్రికి రావల్సిన ఘనత అంతా ఈ బోధకులు పొందుచున్నారు. సహోదరులారా! ఈ విషయాలు గురించి సీరియస్‌గా ఆలోచించండి! స్వస్థత కోసం ప్రత్యేకంగా ఆరాధనలు చేయాలా? మీటింగులు పెట్టాలా? 24 గంటలు స్వస్థత కోసం ప్రార్థనలు అంటూ హడావిడి చేయాలా? యషువ మెస్సియ ఆ తర్వాత అపొస్తలులు కూడా సమయమందును, అసమయమందును వాక్యం ప్రకటించారు. రోగులను స్వస్థపరిచారు. నేటి బోధకుల వలె బుధవారం లేదా శుక్రవారం లేదా శనివారం అంటూ సూచకక్రియలు చేయడం, నానా విధమైన అద్భుతాలు, మహాత్కార్యాలు చేయడం ఇవన్నియు సువార్త పరిచర్యలో భాగాలే. వీటి ద్వారా ప్రజలను రక్షకుని యొద్దకు నడిపించవచ్చు, కాని ప్రజలు నిత్యజీవంలో ప్రవేశించడానికి మాత్రం ఇవి ఏవిధంగా ఉపయోగపడవు. ఆనాడు ఐగుప్తులో ఆయన చేసిన అద్భుతాలు చూసిన ఇశ్రాయేలీయులు ఆయనను నమ్మనందువల్ల కనాను దేశంలో ప్రవేశించలేకపోయారు.

యషువ మెస్సియ పరలోకమునకు ఆరోహణమగుటకు ముందు తన శిష్యులను పిలిచి వారికి “మీరు వెళ్ళి సమస్తజనులను శిష్యులనుగా చేయుడి. తండ్రి యొక్కయు, కుమారుని యొక్కయు, పరిశుద్ధాత్మ యొక్కయు నామమైన ‘‘**యషువ మెస్సియ**’’ నామములోనికి వారికి బాప్తిస్మమియ్యుడి.” అని ఆజ్ఞాపించెను. ఏకాలానికైన బోధకులనబడేవారికి ప్రథమ కర్తవ్యం ఇదే కావాలి. కాని ఈనాడు బోధకులు వాక్యాన్ని కంటే ఇతరత్రా కార్యక్రమాలకే ప్రాధాన్యత ఇస్తున్నారు. ఎందుచేతనంటే వీళ్ళకే వాక్యం తెలియదు కాబట్టి. అందుకే స్వస్థతలంటూ,ప్రజలను ఆకర్షిస్తున్నారు. రకరకాల కార్యక్రమాల పేరుతో ధనం పోగేసుకొంటున్నారు. సిరియా వాడైన నయమానును ప్రవక్తయైన ఏలీషా స్వస్థపరచినపుడు నయమాను ఇచ్చిన విస్తారమైన ధనమును ఎలీషా తిరస్కరించాడు. వాటిని స్వీకరించి గేహాజీ శాపగ్రస్థుడైనాడు (2 రాజులు 5వ అధ్యాయం). అదేవిధంగా లుస్త్రలో బలహీన పాదములుగల వానిని అపొస్తలుడైన సౌలు స్వస్థపరిచినపుడు ఆ ప్రజలందరు వారిని మిక్కిలి హెచ్చించినపుడు సౌలు తనను తాను తగ్గించుకున్నాడు. ప్రజలు ‘యావె’ని మాత్రమే ఘనపరచాలని, ఆయనను మాత్రమే సేవించాలని ఆ ప్రజలకు ప్రకటించాడు. “నిన్ను స్వస్థపరచు యావెను నేనే,” అని ఆయన సెలవిస్తుంటే ఈ ప్రజలు మాత్రం ఆయనను వదిలేసి ఈ బోధకుల వెంటబడుతున్నారు. వారిని అత్యధికంగా గౌరవిస్తున్నారు. వారు ఏమి చెబితే అదే తండ్రి వాక్కుగా భావిస్తున్నారు. ఈ బోధకులు బోధించేది అసత్యం కాబట్టి, వీరు, వీరి బోధను విని ఆ ప్రకారం చేయుచున్న వీరి విశ్వాసులు నరకానికి పోవడానికి సిద్ధంగా ఉన్నారు.

అసలు మనం ఎందుకు సర్వశక్తిమంతుడైన యావెను నమ్ముకుంటున్నామో, మనకు తెలియదు. భక్తి వలన కలుగు ప్రతిఫలమేమిటో తెలియదు. మనకున్న రోగాలు పోగొట్టుకోడానికో లేదా, ఇంకోటి ఏదో పొందడానికి మాత్రమే కాదు మనం భక్తి చేసేది. యషువ మెస్సియ మనకొక వాగ్దానం చేసాడు. ‘‘**నిత్యజీవం అనుగ్రహింతుననునదియే**” ఆయన తానే మనకు చేసిన వాగ్దానం (1 యోహాను 2:25). ఆ వాగ్దానం ప్రకారం నిత్యజీవంలో ప్రవేశించడానికి మనం భక్తిచేయాలి. ఆనాడు మన పితరులు తాము ఈ భూమి మీద పరదేశులమని గ్రహించి విశ్వాసంగలవారై ఆయన ఆజ్ఞలు ప్రకారం జీవించారు, మృతిచెందారు. ఆ నిత్య రాజ్యం ప్రవేశించడానికి వారు ఎదురు చూస్తున్నారు (హెబ్రీ 11:1-16). మనం ఈ లోకంలో బ్రతికినంత కాలం దీర్ఘాయువు కలిగి సుఖంగా జీవించాలంటే, ఆ తర్వాత నిత్యజీవంలో ప్రవేశించాలంటే సర్వశక్తుడైన యావె యందు భయభక్తులు కలిగి, ఆయన ఆజ్ఞలను కట్టడలను పాటించాలి (సామెతలు 3:1,2 మరియు మత్తయి 19:16,17). ఈ విధంగా ఎవరైతే చేస్తారో వారికి ఏ అపాయం రాకుండా, ఏ తెగులు వారిని సమీపించకుండా యావె వారిని కాపాడుతాడు (కీర్తనలు 91).

కాబట్టి సహోదరులారా! మీరు కేవలం శారీరక స్వస్థత పొందినంత మాత్రాన మీకు ప్రయోజనం లేదు. మీ పాపముల నిమిత్తమై మారుమనస్సుపొందండి. మన రక్షకుడైన యషువ మెస్సియ కొరాజీనా, బేత్సయిదా, కపెర్నహూములో విస్తారమైన అద్భుతాలను చేసినను వారు మారుమనస్సు పొందక పోవుట చూసి వారిని గద్దించెను (మత్తయి 11:21,24). అసలు అన్నింటికంటే అతిభయంకరమైన వ్యాధి మన హృదయాలకు పట్టింది. **‘‘హృదయం అన్నింటికంటె మోసకరమైనది. అది ఘోరమైన వ్యాధికలది”** (యిర్మీయా 17:9) అని లేఖనం సెలవిచ్చుచున్నది. ఆ వ్యాధి పోవాలంటే యషువ మెస్సియను మీ హృదయంలోనికి ఆహ్వానించండి. ఆయన ఇప్పటికే మన హృదయాలను తట్టుచున్నాడు. యషువయే వాక్యము, యషువయే సత్యము. కాబట్టి సత్యమైన వాక్యమును తెలుసుకొని ఆ వాక్య ప్రకారం జీవించండి. నిత్యజీవంలో ప్రవేశించండి. మా ఈ ప్రయత్నం అంతా మీ మేలుకొరకేనని అర్థం చేసుకొంటారని ఆశిస్తూ....

**గమనిక**

జీవముగల ఎలోహీం సమాజముల వారి వెబ్‌సైట్ నిర్మించబడినది. మీకు సత్యమును గూర్చి లోతుగా తెలుసుకోవాలన్న అభిలాష ఉన్నచో మా వెబ్‌సైట్‌ను దర్శించండి, అందులో సత్యమును గూర్చిన ఎన్నో పత్రికలను, సందేశములను కనుగొనగలరు. అదేవిధముగా మీకు ఏమైన సందేహములు ఉన్నచో మమ్మల్ని సంప్రదించగలరు, మా వెబ్‌సైట్ అడ్రస్:
www.aotle-india.org



Printed, Published and Owned by Isaac E. Kusuma and Printed at Ratna Offset, Malikipuram - 533 253, E. G. Dt and Published at Malikipuram. @ Editor Isaac E. Kusuma. All rights reserved.